క్లుప్తంగా

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : 2025– 26 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి కోరారు. గురువారం నడిగూడెంలోని గురుకుల పాఠశాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చే నెల 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలి



కేటీఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ

కోదాడరూరల్ : విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంవీఐలు ఎస్‌కె.రాజామహ్మద్, కె.శ్రీనివాస్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కేటీఎస్, మాంటిస్సోరీ ప్రైమ్ స్కూల్‌లలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. విద్యార్థులు పాఠశాలలకు వచ్చి వెళ్లే క్రమంలో రోడ్డు దాటే సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ సీహెచ్. సాయిప్రసాద్, పాఠశాలల యాజమాన్యం కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, లీమ రోజా, సిబ్బంది అశోక్, నాగేశ్వరరావు, కోటి ఉన్నారు.

శ్రీనగర్ కాలనీలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

హుజూర్‌నగర్ : పట్టణంలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో మినిస్ట్రీ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ నుంచి సీఎస్‌సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు, టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో లేబర్ కార్డు కలిగి ఉన్న వారికి ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, వినయ్, స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



పిట్ల పిచ్చయ్య

గరిడేపల్లి : ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల కమిటీని ఎమ్మార్పీఎస్ హుజూర్‌నగర్ ఇన్‌చార్జి బచ్చలకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పిట్ల పిచ్చయ్య మాదిగ, ఉపాధ్యక్షుడిగా అమరారపు గిరి, అధికార ప్రతినిధిగా రేవూరి సతీష్, ప్రధాన కార్యదర్శిగా అమరవరపు నగేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాజయ్య, మండల ఇన్‌చార్జి మంద భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న స్రవంతి

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ఆణెపు కోటయ్యచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మృతుడి భార్య స్రవంతి ఆదుకోవాలని శుభోదయ యువజన సంఘం వారికి వినతి పత్రం అందజేశారు. గురువారం శుభోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో స్రవంతికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గాదె పవన్‌రెడ్డి, సభ్యులు తానం బాల్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, అకిల్ రెడ్డి, జీరోంరెడ్డి, చిన్నారోగ్యరెడ్డి, అజిత్‌రెడ్డి, చింటు, మల్రెడ్డి, తదితరులు ఉన్నారు.

గ్యారంటీల అమలులో విఫలం



మాట్లాడుతున్న కుక్కడపు వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంజయ్య, సోమయ్య, గుర్వయ్య, నరేష్ పాల్గొన్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం

- ఆటోలు, టాటా ఏస్ లాంటి వాహనాల్లో పరిమితికి మించి కూలీల తరలింపు
- ఏదైన ప్రమాదం జరిగితే వీధిన పడుతున్న పేద కుటుంబాలు
- పట్టించుకోని అధికారులు



మినీ వాహనంలో కిక్కిరిసి వెళ్తున్న కూలీలు

మేళ్లచెరువు : బతుకు పోరాటం సాగిస్తున్న రోజువారి కూలీలు నిత్యం కూలి కోసం ఇతర గ్రామాలకు ఆటోలు, ట్రాక్టర్లలో తరలి వెళ్తున్నారు. భూ యజమానులు కూలీలను వాహనాల్లో పరిమితికి మించి తరలిస్తున్నారు. పరిమితికి మించి వాహనాల్లో వెళ్లడం ప్రమాదమని తెలిసినా కూలి కోసం కూలీలకు తప్పడం లేదు. ఇదే అదునుగా భూ యజమానులు ఎక్కువ మందిని ఒకే వాహనంలో తీసుకెళ్తున్నారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సుమారు ఐదు వేల హెక్టార్లలో సాగు చేసిన పత్తి చేనులో పత్తి తీసేందుకు కూలీలు సుమారు 30 నుంచి 50 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లోని తమ్మవరం, గుడిమల్కాపురం, వేపలమాధవరం, కిష్టాపురం, రేవూరు గ్రామాల్లో పత్తి తీసేందుకు ట్రాక్టర్ ట్రక్కుల్లో, ఆటోల్లో కిక్కిరిసి వెళ్తున్నారు. నిత్యం వాహనాల్లో కిక్కిరిసి కూర్చొని వాహనానికి ఇరుపక్కలా వేలాడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. ట్రాలీ ఆటోల్లో సామర్థ్యానికి మించి 30 మందికి పైగా వెళ్తున్నారు. అయితే కూలీలు వెళ్లే మెయిన్‌రోడ్డులో, అడ్డదారుల్లో ప్రయాణం చేస్తూ అక్కడి నుంచి పొలం బాటలో వెళ్తున్నారు. అధ్వానంగా ఉన్న డొంక దారుల్లో ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడుతున్నారు. కావున పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తున్న వారిపై, వాహనాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాలి



వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు నిత్యం కూలి పనులకు వెళ్తుంటారు. ఏదైన ప్రమాదం జరిగితే పేద కుటుంబాలు వీధిన పడుతాయి. వాహనాల్లో ఎక్కువ మందిని తరలించకుండా నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చూడాలి.

– వట్టెపు సైదులు, సీపీఎం మండల కార్యదర్శి

సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



గరిడేపల్లి : సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



నేరేడుచర్లలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నేరేడుచర్ల : నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్లలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, జి.పవన్‌కుమార్, బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, విజయ్‌కుమార్, రామ్మూర్తి, అశోక్, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, శంకర్ రెడ్డి, నాగయ్య, సైదిరెడ్డి, కాల్వ సైదులు, కిరణ్‌కుమార్, వినయ్ గౌడ్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

పానుగోడు జెడ్పీహెచ్‌ఎస్‌లో..

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నరసకుమారి మాట్లాడుతూ.. సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శమన్నారు. ఉపాధ్యాయులు కట్ట శ్రీను, మైనం ప్రభాకర్, నిమ్మల శ్రీనివాస్, ముత్తినేని కోటేశ్వరరావు, శ్రీనివాస్, రాంప్రసాద్, నగేష్, మణికుమారి, జ్యోతి, అరుణ, సుజాత, కోటేశ్వరరావు, నాగమ్మ పాల్గొన్నారు.

నేడు, రేపు న్యాయ విజ్ఞాన సదస్సు

హుజూర్‌నగర్ : జాతీయ న్యాయ సేవా సంస్థ రూపొందించిన ప్రణాళిక అమలులో భాగంగా శుక్ర, శనివారాల్లో హుజూర్‌నగర్ పట్టణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించేందుకు హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాం శ్రీ ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పలువురు న్యాయవాదులు, న్యాయమూర్తులు బాలికల హక్కులు, ఉపయోగాల గురించి ఈ సదస్సులో వివరిస్తారని ఆయన తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక సబ్ జైలులో ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఖైదీలకు గల హక్కులను వివరిస్తూ వారిలో న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు అవగాహన కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. హుజూర్‌నగర్ ఇన్‌చార్జ్ సీనియర్ సివిల్ జడ్జిగా వ్యవహరిస్తున్న కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్, హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, పలువురు న్యాయవాదులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన తెలిపారు.

రైతులకు అందని ధాన్యం సొమ్ము

- ధాన్యం విక్రయించి నెల రోజులు దాటినా జమ కాని నగదు
- 13 మందికి రూ.22 లక్షలు పెండింగ్
- విచారణ పేరుతో కాలయాపన

చిలుకూరు : మండలంలోని కొండాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వానాకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని విక్రయించిన రైతులకు నేటికీ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. గ్రామానికి చెందిన 13 మంది రైతులు ధాన్యం విక్రయించి నెల రోజులకు పైగా అవుతున్నా నగదు అందలేదు. రైతులకు మూడు లారీల ధాన్యానికి సంబంధించిన నగదు రావాల్సి ఉంది. దీంతో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ఇంటి చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే కొండాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇతర రాష్ట్రానికి చెందిన ధాన్యం విక్రయించారని డిసెంబర్ 21వ తేదీన ధాన్యం బోనస్ కోసం కక్కుర్తి అనే శీర్షికతో సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా స్థాయి అధికారులు విచారణ చేసి బాధ్యులను సస్పెండ్ చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మూసివేసి రికార్డులు, ట్యాబ్‌లు స్వాధీనం చేసుకున్నారు. అయితే అంతకు ముందు 776 క్వింటాళ్ల ధాన్యం ధాన్యం విక్రయించిన గ్రామానికి చెందిన 13 మంది రైతులకు రూ. 22 లక్షలు రావాల్సి ఉంది. కాగా, ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ పేరుతో అధికారులు రైతులకు రావాల్సిన నగదు ఆపడం సరికాదని నిర్వాహకులు అంటున్నారు. ఈ విషయంపై ఏపీఎంను వివరణ కోరగా రైతుల వివరాలను మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా అధికారులు రైతుల నగదును ఫ్రీజ్ చేసినట్లు తెలిపారు.

గీత కార్మికులకు ట్యాపింగ్ టెస్ట్



గీత కార్మికులకు ట్యాపింగ్ టెస్ట్ నిర్వహిస్తున్న అధికారులు

మునగాల : కోదాడ నియోజకవర్గంలో అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇప్పిస్తానని కొండిన్య గౌడ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్‌ఎన్.ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గీత కార్మికులకు నిర్వహించిన ట్యాపింగ్ టెస్ట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో గౌడ కులస్తుల సంక్షేమానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్‌ఐ రామకృష్ణ, గౌడ సంఘం నాయకులు గండు అంజయ్యగౌడ్, మామిడి శ్రీనివాస్, అనంతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



మోతె : రావిపహాడ్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కీసర సంతోష్‌రెడ్డి



మునగాల : ఈదులవాగుతండాలో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జైపాల్‌రెడ్డి

మోతె : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రావిపహాడ్, కూడలి గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, పశువుల కొట్టాల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట మధుసూదన్‌రెడ్డి, యలమంచి, కాకి కెనడిరెడ్డి, సంజీవ, జానకిరాములు, అన్నం వెంకటరెడ్డి, గంగయ్య, కిష్టయ్య, ఉపేందర్‌రెడ్డి, ఉపాధిహామీ ఈసీ శ్రీహరి, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి లక్ష్మి, కార్యకర్తలు వీరమల్ల వెంకన్న, గోపయ్య, సుధాకర్, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గరిడేపల్లి : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ కటికం ఆషారమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలుకూరు : నారాయణపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రహదారి, డ్రెయినేజీ నిర్మాణ పనులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కవిత, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పదిర వీరబాబు, నాయకులు నాగేశ్వరరావు, గోపయ్య, లింగస్వామి, రవి పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

మునగాల : మండలంలోని ఈదులవాగుతండా, తాడువాయి గ్రామాల పరిధిలో గురువారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ఈదులవాగు తండా గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు కీత రమేష్, నలబోలు సతీష్‌రెడ్డి, ఉపేందర్, హుస్సేన్, భాస్కర్, సుందర్, ముని, జాన్, నాగమ్మ, సుధీర్‌రెడ్డి, మాలోతు మహేష్, కొండమీది గుర్వయ్య, కారింగుల వీరయ్య, జిల్లేపల్లి బాలకృష్ణ, శంకర్, వినయ్, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళన చెందొద్దు.. దరఖాస్తు చేసుకోండి

- అదనపు కలెక్టర్ రాంబాబు



మేళ్లచెరువు గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాంబాబు, అధికారులు,ప్రజలు



హుజూర్‌నగర్ : వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్తులు



నడిగూడెంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

మేళ్లచెరువు : సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల జాబితాల్లో పేర్లు లేని అర్హులు ఆందోళన చెందవద్దని, మరోసారి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం మేళ్లచెరువు మండలంలోని రామాపురం, మేళ్లచెరువు, యతిరాజపురంతండా, కప్పలకుంటతండా, వెంకట్రామాపురం, యర్రగట్టుతండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లకు పట్టాలు ఇవ్వలేదని సీపీఎం, సీపీఐ నాయకులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ అస్గర్‌అలీ, ఎస్‌ఐ పరమేష్, ఏపీఓ శైలజ, ఎంపీఓ ఫరీద్, ఏఓ పద్మ, ఏఈఓ నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, పాపిరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఎంపిక చేయాలి : ఆర్డీఓ

చిలుకూరు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. ఈ నెల 21, 22న మండల వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో గురువారం చిలుకూరులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ కుడుముల జగదీష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

గరిడేపల్లి : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ప్రసాద్, తహసీల్దార్ బండ కవిత అన్నారు. గురువారం మండలంలోని పొనుగోడు, గారకుంటతండా, రంగాపురం, రేగులగడ్డతండా, అప్పన్నపేట, పరెడ్డిగూడెం, లాచ్యతండా, కొత్తగూడెం, కల్మలచెరువు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో వారు పాల్గొని మాట్లాడారు. గారకుంట తండాలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో తమ పేర్లు లేవని అధికారులతో పలువురు వాగ్వాదానికి దిగారు. అర్హులైన వారందరికీ నాలుగు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుగులోతు నీలాహేమ్లానాయక్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, మండల విద్యాధికారి శత్రునాయక్, పీఆర్‌ఏఈ కళ్యాణ్, వ్యవసాయ అధికారి ప్రీతమ్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నేరేడుచర్ల : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. గురువారం నేరేడుచర్లలోని 5, 6, 12, 13 వార్డుల్లో జరిగిన వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జాబితాల్లో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, వార్డు సభల్లో అందుబాటులో లేనివారు తిరిగి మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ సురగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎంపీఓ హరిసింగ్, ఏఓ జావేద్, ఎస్‌ఐ రవీందర్‌నాయక్, ఆర్‌ఐ నర్సయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, సోమప్ప ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ పట్టణంలో వార్డు సభలు

హుజూర్‌నగర్ : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 15 నుంచి 21వ వార్డుల్లో ప్రజాపాలన వార్డు సభలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత జాబితాలో పేర్లు రాని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, ఎస్‌ఐ ముత్తయ్య, ఏఎస్‌ఐలు బలరామిరెడ్డి, రమేష్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మఠంపల్లి మండలంలో గ్రామసభలు

మఠంపల్లి : రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా జాబితాల్లో పేర్లు రాని వారు ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎల్ మంగారాథోడ్ కోరారు. గురువారం మండలంలోని భీల్యానాయక్‌తండాలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడారు. అదే విధంగా రఘునాథపాలెం, యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, రామచంద్రాపురంతండా, గుండ్లపల్లి, బక్కమంతులగూడెం గ్రామాల్లో కూడా గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభలలో ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ డి.నరేష్, పి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, లక్ష్మణ్‌నాయక్, నాగిరెడ్డి, ఉమాదేవి, నారమ్మ, ఎం.నరేష్, లక్ష్మీపార్వతి, తదితరులు పాల్గొన్నారు.

మోతె మండలంలో..

మోతె : అర్హులందరికీ సంక్షే పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు. గురువారం మండలంలోని ఆరు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ సభల్లో పథకాలకు లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. జాబితాల్లో పేర్లు రాని వారు గ్రామ సభల్లో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీడీఓ ఆంజనేయులు, ఏఓ అరుణ, ఎంఈఓ గోపాల్‌రావు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి పి.సతీష్‌కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన –గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు అధికారులు చదివి వినిపించారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిర ఇళ్ల జాబితాలో అనర్హుల పేర్లు ఉన్నాయని, పేదల పేర్లు ఎందుకు లేవని స్థానికులు అధికారులను నిలదీశారు. అలాగే శ్రీరంగాపురం, చాకిరాల గ్రామాల్లో కూడా గ్రామ సభలు నిర్వహించారు. సభలలో జిల్లా డీఆర్‌డీఓ పీడీ అప్పారావు, తహసీల్దార్ వి.సరిత, ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్, మండల వ్యవసాయాధికారి రాయపు దేవప్రసాద్, డాక్టర్.బి.అఖిల, ఎంపీఓ విజయలక్ష్మి, ఏపీఎం రామలక్ష్మి, ఏఈఓ మౌనిక, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, ప్రత్యూష, ప్రజలు పాల్గొన్నారు.

కోదాడ మండలంలో..

కోదాడరూరల్ : మండలంలో సంక్షేమ పథకాల అమలుపై నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు కొనసాగుతున్నాయి. గురువారం తొగర్రాయి, కూచిపూడి, కూచిపూడితండా, చిమిర్యాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా జాబితాలో అర్హులైన తమ పేర్లు లేవని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అర్హుల పేర్లు లేకుండా అనర్హుల పేర్లతో జాబితా ఎలా తయారు చేస్తారని అధికారులను ప్రశ్నించారు. పేర్లు లేని అర్హులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు అధికారులు సూచించారు. ఎంపీడీఓ వీవీ రాంచందర్‌రావు, తహసీల్దార్ వాజిద్ అలీ, ఎంపీఓ పాండురంగన్న, ఏఓ రజిని, ఏపీఓ శానియా, కార్యదర్శులు, నాయకులు ఉన్నారు.

గోపాలపురంలో రసాభాసాగా గ్రామసభ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసాగా మారింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు పథకాల్లో అర్హుల పేర్లు లేవని, ఉద్యోగస్తులు, రిటైర్డు ఉద్యోగులు, పెద్దరైతుల పేర్లు ఉండటం ఏంటని ఎంపీడీఓను గ్రామస్తులు నిలదీశారు. జాబితాను రద్దు చేసి మళ్లీ సర్వే చేసి నిరుపేదలను న్యాయం చేయాలని కోరారు. ఎంపీడీఓ లావణ మాట్లాడుతూ జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్, ఆర్‌ఐ, కార్యదర్శి, అధికారులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



జిల్లా రిజిస్ట్రార్‌ను సన్మానిస్తున్న చైర్మన్, సభ్యులు

చిలుకూరు : రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని జిల్లా రిజిస్ట్రార్ కె.మైకేల్ బోస్ కోరారు. గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రుణాల రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. రుణాలు సకాలంలో చెల్లిస్తే ఎలాంటి అపరాధ రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. అనంతరం ఆయనను చైర్మన్, డైరెక్టర్లు, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ అలసగాని జనార్దన్, జిల్లా సేల్స్ ఆఫీసర్ జాన్ పాషా, బ్రాంచి మేనేజర్ కృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సీఈఓ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ కస్తూరి సైదులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

లక్ష ఉత్తరాల పోస్టును జయప్రదం చేయాలి



ఉత్తరాలు పోస్టు చేస్తున్న ధర్మ సమాజ్‌వాది పార్టీ నాయకులు

నేరేడుచర్ల : రిపబ్లిక్ డే రోజు జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ధర్మ సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష ఉత్తరాల పోస్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు అవిరెండ్ల నాగేంద్రబాబు కోరారు. గురువారం నేరేడుచర్ల మండల కేంద్రంలో సీఎంకు ఉత్తరాల పోస్టు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. భారత గణతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం అమలైన దినోత్సవంలో జాతీయ జెండా వద్ద అంబేద్కర్ చిత్రపటం ఉంచాలని, విద్యా సంస్థల్లో ప్రార్థన స్థానంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా సంస్థలకు ఆదేశించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్యాధికార సమితి సభ్యులు యడవల్లి అరుణ్, ఇంజమూరి యల్లయ్య, మంద కాంతయ్య, సైదులు, నాగరాజు, పోతుగంటి మధు, నరేష్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

హుజూర్‌నగర్ : పట్టణంలో విద్యుత్ ఎల్‌టీ లైన్ పనులు చేపడుతున్నందున గాంధీ పార్క్, పీర్ల కొట్టం, సాయిబాబా గుడి ప్రాంతాలలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయం4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ రాం ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

దాతలకు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా చేపట్టిన కల్యాణ మండపం నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలు వెంపటి రామాంజనేయులు, వెంపటి అప్పారావు, నాగరత్న కుమారి, దీప్తిని గురువారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు చెన్నూరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొండ వెంకన్న, వందనపు సూర్యప్రకాశరావు, దయాకర్, ఉపేందర్, లోకేశ్వరరావు, దుర్గారావు, వెంకటేష్, పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

మునగాల : ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ కోరారు. గురువారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో వికలాంగులకు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.